నమస్తే తెలంగాణ

శనివారం 9 మార్చి 2013

www.namasthetelangaana.com

మన పత్రిక మన ఆత్మగౌరవం

పేజీలు : 14 + 16

Published Simultaneously from **Hyderabad** | **Karimnagar** | **Warangal** | **Khammam** | **Nalgonda** | **Mahaboobnagar** | **Nizamabad** |

సంపుటి : 2 | సంచిక : 291 | వెల : రూ. 4 | హైదరాబాద్ |



శ్రీరామ్ గోల్డ్ లోన్

బంగారంపై రుణాలు

షరతులు వర్తిస్తాయి.

వెంటనే సంప్రదించండి:
ఫోన్: 040-23434462/63
లేదా ఏదేని శ్రీరామ్ బ్రాంచీని




# ఇన్‌కాయిస్ సేవలు అభినందనీయం

■ ఈస్ట్రన్ నావెల్ కమాండ్ వైస్ అడ్మిరల్ బిమల్‌కుమార్




మాట్లాడుతున్న ఈస్ట్రన్ నావెల్ కమాండ్ వైస్ అడ్మిరల్ బిమల్ కుమార్

దుండిగల్, మార్చి 8 (టీ మీడియా): ఇన్‌కాయిస్ (భారత జాతీయ మహాసముద్ర సమచార సేవా కేంద్రం) ద్వారా అందే విలువైన సమాచారం నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతున్నదని భారత నావికాదళం ఈస్టర్న్ నావెల్ కమాండ్ వైస్ అడ్మిరల్ బిమల్‌కుమార్‌వర్మ అన్నారు. 3వ యూజర్ ఇంటరాక్షన్ వర్క్‌షాపును నగర శివారులోని ఇన్‌కాయిస్ సంస్థలో శుక్రవారం నిర్వహించింది. దేశ విదేశాల మత్స్యకారుల ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి బిమల్‌కుమార్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌కాయిస్‌తో లబ్ధి పొందుతున్న మత్స్యకారులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సముద్ర స్థితిగతులపై ఇన్‌కాయిస్ సమాచారం వందశాతం ఖచ్చితమైందన్నారు. అనంతరం ఇన్‌కాయిస్ డైరెక్టర్ ఎస్‌ఎస్‌సీ షనాయ్, సీనియర్ అడ్మినిస్ట్రేటీవ్ అధికారి కేకేవీ చారి మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంత ప్రజలను విలువైన సమాచారాన్ని అందించడాన్నే లక్ష్యంగా చేసుకుని ఇన్‌కాయిస్ పనిచేస్తుందన్నారు.